ప్రజాశక్తి
బుధవారం 29 మే 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



ఆన్‌లైన్ పద్ధతిలో సిబ్బంది కేటాయింపు

ప్రజాశక్తి-నెల్లూరు : సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఆన్‌లైన్ పద్ధతిలో సిబ్బందిని కేటాయిస్తూ మొదట విడత కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరి నారాయణన్ నిర్వహించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో అన్ని నియోజకవర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల సమక్షంలో ఆన్‌లైన్‌లో కౌంటింగ్ సిబ్బంది కేటాయింపునకు సంబంధించి మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో పూర్తి చేశారు. డిఆర్ఓ లవన్న, ఎన్ఐసి జిల్లా సమాచార అధికారి సురేష్, అసిస్టెంట్ రిటర్నింగ్ పాల్గొన్నారు.

కష్టజీవుల ఆత్మబంధువు 'జక్కా'..!

కమ్యూనిస్టు యోధుడు ..పేద ప్రజల ఆత్మ బంధువులు. నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో కలికితురాయి....ఏడు దశాబ్దాలు అలుపెరగని పోరాట ధీరుడు...పేద ప్రజల ఆశాజ్యోతి.. కార్మిక, కర్షక, కష్టజీవులకు కొండంత అండ...బడుగు, బలహీన వర్గాలకు ఆప్తుడు..ఉద్యమాల రూపశిల్పి.... రాజకీయ నేతలకు జక్కా వెంకయ్య... పేద ప్రజలు, కార్మికులు, కష్టజీవులకు వెంకన్న ఆప్తులకు జెవి. సింహపురిలో పేద ప్రతినిధిగా ఏడు దశాబ్దాలు అలుపెరగని పోరాటం చేసిన ధీరుడు జక్కా వెంకయ్య...1930 నవంబర్ 3 జన్మించిన ఆయన కడవరకు కమ్యూనిస్టుగా, నిజాయితీ, నిబద్ధత, నిక్కచ్చితనంతో జీవించారు. 2018 మే 29న మృత్యువుతో పోరాడుతూ తుది శ్వాస విడిచారు. నేడు ఆయన 6వ వర్ధంతి ఈ సందర్భంగా 'ప్రజాశక్తి' ప్రత్యేక కథనం.

- కడదాక నిబద్ధత కమ్యూనిస్టు
- ఉద్యమ రూపకల్పనలో ఆయనకు సాటి ఎవరు
- నేడు 6వ వర్ధంతి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సిపిఎం సీనియర్ నాయకులు జక్కా వెంకయ్య సింహపురి రాజకీయ చరిత్రలో ఒక వేగు చుక్క. భూస్వామ్య రాజకీయాలు, పెత్తందారుల రాజ్యమేలుతోన్న తరుణంలో పేద ప్రజల కోసం తానున్నానంటూ సింహపురి గడ్డపై ఉదయించారు. జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం మండలం, దామరమడుగు గ్రామంలో 1930 నవంబర్ 3న జక్కా రమణయ్య, జక్కా శంకరమ్మ దంపతులకు జన్మించారు. బుచ్చిరెడ్డిపాళెంలోని హైస్కూల్‌లో ఎస్‌ఎస్‌ఎల్‌సి చదివారు. 1951 వరకు గ్రామంలో వ్యవసాయం చేశారు. 1948 నుంచి 1951 వరకు ఆనాటి కమ్యూనిస్టుపార్టీ నిషేధంలో ఉన్నందున రహస్య జీవితం గడిపే కమ్యూనిస్టు నాయకులకు దామరమడుగులో తలదాచుకునేవారు. గ్రామంలో జక్కా వెంకయ్య వారికి రక్షణగా ఉండేవారు. 1948లో మద్రాసు ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీని నిషేధించింది. దామరమడుగు గ్రామంలో జక్కా వెంకయ్యను అరెస్టు చేసి కోవూరు కోర్టులో 15రోజులు రిమాండ్‌లో ఉంచారు. 1951లో భూమికోసం, భుక్తి కోసం తెలంగాణలో జరిగిన సాయుధ పోరాటం స్ఫూర్తితో డాక్టర్ జెట్టిశేషారెడ్డి ప్రోత్సాహంతో పార్టీ సభ్యులుగా చేరారు. అప్పుడే 1951లోనే దామరమడుగు గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ శాఖను ఏర్పాటు చేశారు.1953లో వ్యవసాయ కూలీలకు ఒరు సవా సేర్లు కూలి కావాలని స్వగ్రామం నుంచి జక్కా పోరాటానికి నాయకత్వం వహించారు. 1956లో కమ్యూనిస్టు పార్టీ జిల్లా కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. 1955లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో పార్టీ విజయం కోసం జక్కా విస్తృతంగా తిరిగారు. 1957లో దామరమడుగు గ్రామ సర్పంచిగా ఎన్నికయ్యారు. 1957నుంచి 1964 వరకూ దామరమడుగు సర్పంచిగా గ్రామాభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. 1963 నుంచి దేశంలోని ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో వచ్చిన భిన్నాభిప్రా యాలను దృష్టిలో పెట్టుకొని సిపిఎం నిర్మాణానికి కృషిచేశారు. 1965లో ఉద్యమంలో భాగంగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో సంవత్సరం ఐదు నెలలు జైలు జీవితం గడిపారు. 1968లో కమ్యూనిస్టు ఉద్యమంలో తిరిగి భిన్నాభిప్రా యాలు వచ్చినప్పుడు జిల్లాలో సిపిఎంను నిలబెట్టేందుకు ఎనలేని కృషిచేశారు. 1969లో సిపిఎం జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. 1952 నుంచి 1956వరకు యువజన సంఘం జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 1958 నుంచి వ్యవసాయ కార్మిక ఉద్యమంలో కీలకపాత్ర వహించారు. 1972లోనే అల్లూరు నియోజకవర్గం శాసనసభ్యునిగా పోటీ చేసి కేవలం 504ఓట్ల తేడాతో ఓడిపోయారు. 1958 నుంచి 1972వరకూ జిల్లాలో చెరువు లోతట్టు, బంజరు సాగు దార్ల పోరాటానికి నాయకత్వం వహించారు. జిల్లాలో సుమారు 10వేల ఎకరాలు రైతులకు దక్కేలా చేశారు. 1974లో బంజరు భూముల ఆక్రమణ, వ్యవసాయ కూలీల కూలిరేట్ల కోసం జరిగిన పోరాటానికి జక్కా నాయకత్వం వహించారు. 1974లో మేలో జరిగిన చారిత్రాత్మక రైల్వే సమ్మెను జయప్రదం చేసేందుకు రహస్య జీవితం గడుపుతూ కృషిచేశారు. 1975లో ఎమర్జెన్సీలో సంవత్సరం పదిరోజులు నెల్లూరు జైలులో ఉన్నారు. మధ్యలో ఒక నెల ముషీరాబాద్ జైలుకు తరలించారు. జక్కా జైల్లో ఉన్న సమయంలో రాజకీయ క్లాసులు బోధించారు. సత్యనారాయణరెడ్డి, గౌస్ లబ్బయ్యలు ఈయన క్లాసులు వినేవారంటే జక్కా వెంకయ్య తెలివితేటలు ఏపాటివో అర్థం చేసుకోవచ్చు.1978లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కోవూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 1978 జిల్లాలో బంజరు భూముల ఆక్రమణ ఉద్యమాన్ని నిర్వహించారు. 1979 మార్చిలో రికార్డుల్లో లేకుండా చేసిన అదనపు భూములను బయటకు వెలికితీ యాలని పోరాటంలో యల్లాయపాలెంలో పోలీసు కాల్పులు జరిగాయి. అందులో గాలంకి తిరుపాలు మృతి చెందారు. 1979మేలో తుపాన్ సందర్భంగా జిల్లాలో అఖిలపక్ష రైతు ఉద్యమంలో కీలక పాత్ర వహించారు. పోరాట ఫలితంగా రైతులకు కొన్ని రాయితీలను ప్రభుత్వం అం దించింది. ఉద్యమ సందర్భంగా

జక్కా వెంకయ్య

కావలిలో జరిగిన కాల్పుల్లో గౌరవరం రైతు చింతా శేషారెడ్డి మృతిచెందారు. వారి కుటుం బాన్ని ఆదుకునేందుకు పార్టీ తరఫున ఆర్థిక సాయం అందించారు. 1983 ఎన్నికల్లో కోవూరు అసెంబ్లీ నుంచి పోటీ చేసి ఓడి పోయారు. 1984లో జరిగిన ప్రజాస్వామ్య పున రుద్ధరణ పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు. 1985లో అల్లూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎంఎల్ఎగా గెలు పొందారు. నియో జకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. రైతుల సమస్యలపై ప్రధాన దృష్టిపెట్టారు. 1989లో అల్లూరు నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 1994లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అల్లూరు నుంచి పోటీ చేసి తిరిగి మళ్లీ ఎన్నికయ్యారు. 1996లో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యునిగా ఎన్నికయ్యారు. 2002లో ఆక్వా రైతుల సమస్యలపై జరిగిన దీర్ఘకాలిక పోరాటానికి జక్కా నాయకత్వం వహించారు. 2002లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. 2004లో ఆయనకు గుండెపోటు రావడంతో నెల్లూరు రామచంద్రారెడ్డి, చెన్నైలోని విజయ ఆస్పత్రిలో చికిత్స పొందారు. గుండె 30శాతం పనిచేస్తేనే 14 సంవత్సరాలు జీవించారు. డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారు. జిల్లాలోని పేదలు, కార్మికులు, కర్షకులు, కష్టజీవులు, ఏ ఒక్కరికి చిన్నపాటి కష్ట మొచ్చినా బాలాజీ నగర్‌లోని సిపిఎం కార్యాలయం. అందులో ఉండే జక్కా వెంకయ్య గుర్తుకొచ్చేవారు. ఎవరు ఏ కష్టంతో వచ్చినా ఆయన అందుకు పరిష్కారం చూపేవారు. రోజుకో పార్టీ మారుతూ, ధనార్జనే ధ్యేయంగా నడుస్తున్న నేటి లక్ష్యాల తాను నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతం కోసం 70 సంవత్సరాలు పనిచేసిన గొప్ప వ్యక్తి జక్కా వెంకయ్య. రాజకీయ నేతలు ఆయనను జక్కా వెంక య్య అంటారు. పేద ప్రజలు వెంకన్న అంటారు. ఆయన సన్నిహితులు జెవి అంటారు. ఇరిగేషన్ సిస్టమ్‌పై ఏవి వచ్చినా కర్షకులు, మంత్రులు, పెద్ద పెద్ద మేధావులు జక్కా వెంకయ్య సలహాలు తీసుకునే వారంటే ఆయన ప్రతిభ ఎంతటిదో తెలుస్తోంది. జిల్లాలో జరిగిన అనేక సామాజిక ఉద్యమాలకు ఆయన ఆద్యుడు. అంతటి యోధుడు. 2018 మే 29న అనారోగ్యంతో మనల్ని వదిలి వెళ్లిపోయారు. నేడు ఆయన 6వ వర్ధంతి ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేసినప్పుడే నిజమైన నివాళి.

నేడు 'జక్కా' స్మారక హాల్ ప్రారంభం

వి.ఎస్.ఆర్, పి.మధు రాక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :

సింహపురి కమ్యూ నిస్టు ఉద్యమ నిర్మాత, జక్కా వెంకయ్య 6వ వర్ధంతి సందర్భంగా ఆయన పేరుపై జెవిఎస్ ట్రస్ట్ భవన్‌లో నిర్మించిన హాల్‌ను నేడు సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు ప్రారంభిస్తారు. నేడు సాయ ంత్రం 4 గంటలకు జరిగే సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పాల్గొన నున్నారు. అపోలో ఆస్పత్రి ఎదురుగా ప్రముఖ ప్రజా వైద్యులు జెట్టిశేషారెడ్డి పేరుపై 2012 జూన్ 6 జెవిఎస్ ట్రస్ట్ ఏర్పాటు చేశారు. ఐ. జనార్దన్‌రెడ్డి అధ్యక్షులు, పులిగండ్ల శ్రీరాములు కార్యదర్శిగా , ఎస్. బోగేశ్వరావు కోశాధికారిగా కమిటీ ముందుకు సాగింది. 2012 జులై 21 ఎయిమ్స్ వైద్యులు ఆధ్వర్యంలో ప్రారంభ సభ నిర్వహించారు. అప్పటి నుంచి ట్రస్ట్ తరపున అనేక కార్యక్రమాలు నిర్వహిం చారు. 2013 మార్చి 3న జరిగిన శంకు స్థాపన కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎలు బొల్లినేని కృష్ణయ్య, జక్కా వెంకయ్యలతోపాటు అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు. అప్పటి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, జక్కా వెంకయ్య జెవిఎస్ ట్రస్ట్ భవన నిర్మాణానికి విశేష కృషి చేశారు. అనేక మంది జెవిఎస్ అబిమానులు, సిపిఎం శ్రేయో భిలాషులు, నగర ప్రముఖులు నిర్మాణానికి సహ కరించారు. అతి తక్కువ కాలంలోనే నగరంలో మంచి వసతులతో ప్రజలకు అందు బాటులోకి వచ్చింది.

2016 జూన్ 12 ప్రముఖ జర్నలిస్టు ఎన్. రామ్‌తోపాటు అనేక మంది పెద్దల సమక్షంలో జెవిఎస్ ట్రస్ట్ భవనం ప్రారంభమైంది. అప్పటి నుంచి అనేక సేవా కార్యక్రమాలు, మెడికల్ క్యాంప్‌లు, సభలు, సమవేశాలకు నిర్వహి స్తున్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఇక్కడ సమావేశ మందిరం అందుబాటులోకి వచ్చింది. ఈ ట్రస్ట్ నిర్మాణంలో జక్కా వెంకయ్య విశేష కృషిచేశారు. 2018 మే 29న ఆయన మృతి చెందారు. ఆయన పేరుపై జెవిఎస్ ట్రస్ట్ భవన్‌లో నూత నంగా జక్కా వెంకయ్య స్మారక హాల్‌ను నిర్మాణం చేశారు. దీనిని నేడు పి.మధు ప్రారంభిం చను న్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివా సరావు ముఖ్య అతిథిగా సమావేశంలో ప్రసంగిం చనున్నారు. జయప్రదం చేయాలని ట్రస్ట్ ఛైర్మన్ చంద్ర రాజగోపాల్ విజ్ఞప్తి చేశారు.



జక్కా వెంకయ్య

జక్కా వెంకయ్య స్మారక హాల్

రిసోర్స్ పర్సన్లకు శిక్షణ

నెల్లూరు : స్థానిక జెట్టి శేషరెడ్డి విజ్ఞాన కేంద్రంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం మారిన 10 వ తరగతి నూతన పాఠ్యపుస్తకాలపై రిసోర్స్ పర్సన్ లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఎం.వి చలపతి శర్మ, కామయ్య, లెక్చరర్ ఎస్‌కె గౌస్‌బాషలు మారిన 10వ తరగతి పాఠ్య పుస్తకాలల్లో ముంద్రించిన పాఠ్యాంశాలు, విద్యార్థులకు ఏ తరహాలో బోధన చేసి అవగాహన కల్పించి మేధోసంపత్తిని ఏ విధంగా పెంపొందింప చేయాలని, ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ఏ విధంగా దోహదపడుతాయో వివరించారు. అనంతరం జూన్ 23వ తేదిన బౌతిక శాస్త్రం, జీవ శాస్త్రం, సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులకు నూతన పాఠ్యాపుస్తకాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు లెక్చరర్లు జిలానీ బాషా, వంశీ చరణ్, మారుతీ కేశవ్ ఉన్నారు.

పరిశుభ్రత అవసరం

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలంలోని అత్తింటివారిపాలెం సెంటర్‌లో సిడిపిఒ శర్మిష్ఠ సూచనల మేరకు సూపర్‌వైజర్ సునీత ఆధ్వర్యంలో ప్రపంచ ఋతు పరిశుభ్రత దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ రాధ మాట్లా డుతూ మహిళలు ఆరోగ్యంగా ఉండటానికి వారి ఋతు చక్రంలో పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఆషా, వరలక్ష్మి, అంగన్‌వాడీ వర్కర్ రాధ పాల్గొన్నారు.

అల్లర్లకు పాల్పడితే రౌడీషీట్ తెరుస్తాం..

ప్రజాశక్తి-నెల్లూరు

కౌంటింగ్ ప్రక్రియ పూర్తయి ప్రభుత్వ పాలన ప్రారంభం అయ్యే వరకు జిల్లాలో 144 సెక్షన్, పోలీసు యాక్టు 30 అమలులో ఉంటుందని, ఎవరైనా ఎన్నికల కోడ్ నియమనిబంధనల ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని అల్లర్లకు పాల్పడిస్తే రౌడీషీట్ తెరుస్తామని నగర, రూరల్ డిఎస్‌పిలు డి. శ్రీనివాసులరెడ్డి, వీరాం జనేయరెడ్డి హెచ్చరిం చారు. మంగళవారం నగర డిఎస్‌పి కార్యాల యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు అలాగే జిల్లా ఎన్నికల అధికారి ఎం హరి నారాయణ, ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ సూచనల మేరకు గట్టి బందోబస్తుకు అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల నియమావళిని అనుసరించి కౌంటింగ్ పూర్తియి ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయం సాధించిన అభ్యర్థులు , అభిమానులు ర్యాలీలు చేసినా, బాణా సంచా కాల్చినా, సభలు నిర్వహించినా చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సభలు, సమా వేశాలు పూర్తిగా నిషేదించామన్నారు. క్రీడా కారులు ఆటల పోటీలల్లో విజయం సాధించినా.. ఓటమి పాలైనా ఏ విధంగా వ్యవహరిస్తారో ఒక్క సారి ఆలోచన చేసి అటువంటి స్ఫూర్తితో వ్యవహరిం చాలని పిలుపు నిచ్చారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా జిల్లా అంతటా 144 సెక్షన్ అమలులో ఉందని అలాగే పోలీసు 30 యాక్ట్ కూడా అమలులో ఉన్నందున ప్రజలు దీన్ని దష్టిలో పెట్టుకుని చట్టాలకు లోబడి మసులు కోవాల్సి ఉంటుం దన్నారు. ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా జిల్లాలో ఇప్పటికే రౌడీషీటర్లను ,అల్లర్లకు పాల్పడే అవకాశం ఉన్న అనుమానంతో మరి కొంత మందిని బైండోవర్ చేశామన్నారు. నగర డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, రూరల్ డిఎస్పి వీరాంజనేయరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్‌పిలు

కౌంటింగ్‌కు సర్వం సిద్ధం : కలెక్టర్

ప్రజాశక్తి -నెల్లూరు : జిల్లాలో జూన్ 4వ తేదీన సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరి నారాయణన్ తెలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో కలెక్టర్ ఎం హరినారాయణన్, ఎస్ పి కె.ఆరీఫ్ హఫీజ్ పాల్గొని కౌంటింగ్ ఏర్పాట్ల సంబంధించిన వివరాలను వెల్లడించారు. కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవ ర్గాల ఓట్ల లెక్కింపును కనుపర్తిపాడులోని ప్రియ దర్శి ని కాలేజీలో జూన్ 4న ఉదయం 8 గంటలకు ప్రారంభిస్తామన్నారు.

భూసార పరిరక్షణపై అవగాహన

వలేటివారిపాలెం : మండలంలోని నేకునాంపురంలో భూసార పరిరక్షణపై రైతులకు అవగాహన సదస్సు మండల వ్యవసాయ అధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి కందుకూరు వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు పి అనసూయ హాజరయ్యారు. సేంద్రియ ఎరువులతో సాగు రైతులకు బహు ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. వ్యవసాయ సహాయకులు ప్రభు పాల్గొన్నారు.

సమగ్ర పోషక యాజమాన్యంపై అవగాహన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని కోడూరు-1, 2, ఈ దూరు, వరకవి పూడి గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలలో మంగళవారం సమగ్ర పోషక యాజమాన్యం పద్ధతులపై అవగా హన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంఏఓ వి.వి శిరీష రాణి మాట్లాడుతూ వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులు వరిలో దిగుబ డులపై ప్రభావం చూపు తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో తక్కువ ఖర్చుతో కూడిన పద్ధతులను వినియో గించాలని సూచించారు. రసాయన ఎరువులను మాత్రమే వాడకుండా సేంద్రియ పదార్థాలను కూడా ఉపయోగించాలని సూచించారు. అవగాహన సదస్సుల్లో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆర్. దయానా, వైష్ణవి, రైతులు పాల్గొన్నారు.

జక్కా వెంకయ్య వర్ధంతిని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ జక్కావెంకయ్య 6వ వర్ధంతి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు మారుబోయిన రాజా తెలిపారు. మంగ ళవారం ఆయన తోటపల్లిగూడూరులో పర్యటించారు. రాజా ఇస్కపాలెం గ్రామంలో మాట్లాడారు. సిఐటియు మండల కమిటీ, నరుకూరు సెంటర్ ఆటో యూనియ న్ ఆధ్వర్యంలో ఈనెల 29న మధ్యాహ్నం 12 గంటలకు నరకూ రు సెంటర్లోనే జక్కా వెంకయ్య స్మారక సిఐటియు కార్యాల యంలో వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివా సరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి టివివి ప్రసాద్, కె అజయ్ కుమార్ పాల్గొంటారన్నారు.

233 మందికి వైద్య పరీక్షలు

గుడ్లూరు : మండలంలోని బసిరెడ్డి పాలెం సచివాలయం పరిధిలో వైద్య ఆరోగ్య సురక్ష పథకం కింద 233 మందికి వైద్య అధికారి డాక్టర్ మారుతీ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. వడగాలులకి తట్టుకునేందుకు వీలుగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. 25 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన అద్దాలు సిఫారసు చేశారు.



ఎన్‌టిఆర్‌కు ఘన నివాళి

కందుకూరులో..

వలేటివారిపాలెం : వలేటివారిపాలెం టిడిపి కార్యాలయంలో మంగళవారం స్వర్గీయ నందమూరి తారకరామారావు 101 జయంతి వేడుకలు నిర్వహించారు. పార్టీ కార్యాలయం ఎదుట మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం పార్టీ జెండా ఎగురవేశారు. ఎన్‌టిఆర్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. లక్ష్మీ నరసింహం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని కొనియాడారు. గ్రామ పార్టీ అధ్యక్షులు కాకుమాని ఆంజనేయులు టిడిపి నాయకులు ఘటమనేని లక్ష్మీనరసింహ కామినేని అశోకు గుప్త మహేశ్వర రావు పరిటాల భాస్కరరావు పాల్గొన్నారు.

మనుబోలు : మనుబోలు వీరభద్ర స్వామి ఆలయం వద్ద టీడీపీ నాయకులు కార్యకర్తలు కీర్తిశేషులు మాజీ సిఎం ఎన్‌టిఆర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి రాయపాటి కిరణ్ కుమార్, మాజీ ఎంపీపీ చేరెడ్డి రామిరెడ్డి, దండు చంద్రశేఖర్ రెడ్డి, కలికి రమేష్ రెడ్డి, సుధీర్ రెడ్డి, మారం రెడ్డి రమణారెడ్డి, దామోదర్ రెడ్డి, పద్మనాభరెడ్డి, బండి కట్టు రవి, నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

కందుకూరు : నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా కందుకూరులోని టిడిపి కార్యాలయంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూల మాలవేసి నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు నివాళులర్పించారు. నాగేశ్వరరావు కేక్ కట్ చేసి నేతలకు తినిపించారు. స్వర్గీయ ఎన్టీఆర్ గొప్పతనం గురించి, పేద ప్రజలకు చేసిన సేవల గురించి కొనియాడారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గుడ్లూరు : దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జన్మదిన సందర్భంగా గుడ్లూరు ఎన్టీఆర్ ట్రస్టు భవనములో టిడిపి నాయకులు, అభిమానులు ,కార్యకర్తలు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. కేకు కట్ చేసి మిఠాయిలు పంచారు. రామారావు అడుగు జాడల్లో నడుస్తామన్నారు. ఆయన ఆశయాలు కొనసాగిస్తామని మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు ,మేకపోతులు రాఘవయ్య ,పువ్వాడి వేణుగోపాల్ పాల్గొన్నారు.

లింగసముద్రం : స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకను లింగసముద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.మంగళవారం సాయంత్రం ఆ పార్టీ మండల అధ్యక్షులు వేముల గోపాలరావు ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ కేకును గోపాలరావు కట్ చేశారు. గ్రామ పార్టీ అధ్యక్షులు గాలంకి ప్రసాద్,విశ్వనాథపురం గ్రామ సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు,జనసేన నాయకులు జనసేన నాయకులు కొణిదెన శ్రీనివాసులు,తెలుగుదేశం పార్టీ నాయకులు పూరిమిట్ల బాలకోటయ్య,గొర్రెపాటి సాంబయ్య, గొల్లపల్లి వెంకటేశ్వర్లు ఉన్నారు.

నెల్లూరు : సినీ రంగమే కాకుండా రాజకీయ రంగంలో సైతం తనదైన ముద్ర వేసుకున్న కారణజన్ముడు, ప్రజా నాయకుడు అన్న నందమూరి తారక రామారావు అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం టిడిపి జిల్లా కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, అన్న నందమూరి తారక రామారావు 101 వ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకలలో ఆయన పాల్గొన్నారు. మాజీ మంత్రివర్యులు పొంగూరు నారాయణ, పార్లమెంటు అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, ఎన్ టి ఆర్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు తాళ్లపాక రమేష్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు కంభం విజయరామి రెడ్డి ఉన్నారు.



లింగసముద్రంలో..

ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు..!

ప్రజాశక్తి-నెల్లూరు

తన తల్లి తీవ్రమైన అనారోగ్యంతో ప్రాణాపాయ స్థితిలో ఉందని, ఆమెకు చికిత్సలు నిర్వహించి ప్రాణాలను కాపాడేందుకు తగిన ఆర్థికస్థోమతలేదని దాతలు దయచూపి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని ముత్యాల పాటి వెంకట శివకుమార్ వేడుకుంటున్నాడు. మంగళవారం జర్నలిస్టు భవన్‌లో మీడియా ముందు తన ఆవేదన వ్యక్తం చేశారు.

నెల్లూరు అయ్యపగుడి ప్రాంతంకు చెందిన ముత్యాలపాటి వెంకట శివకుమార్ తల్లి పార్వతి (59) మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతుంది. ఆమెను చికిత్స నిమిత్తం చెన్నై విజయ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పొదుపు డబ్బులతో దాదాపు రూ. 4 లక్షల వరకు ఖర్చు చేశారు. ఇప్పటివరకు 9 లక్షలు బిల్లు అయింది. అందులో 4 లక్షలు పోగా మిగిలిన 5 లక్షలు వరకు వైద్యశాల యాజమాన్యానికి చెల్లించాల్సి ఉందన్నారు. ఇంకా రూ. 20 లక్షలవరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. ఆరోగ్యశ్రీ వర్తిం చకపోవడంతో పాటు సి.ఎం. రిలీఫ్ ఫండ్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో మంజూరు కాలేదని శివకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. దాతలు ఎవరైనా సాయం చేయాలనుకుంటే ముత్యాల పాటి వెంకట శివకుమార్, బ్యాంకు ఖాతా నెంబరు 35352200000382, కెనరా బ్యాంకు, ఐ.ఎఫ్.సి.కోడు సిఎన్ఆర్‌బి 001 3535, బుజ బుజ నెల్లూరు బ్రాంచ్‌కు జమ చేయాలని విజ్ఞప్తి చేశాడు. ఫోన్పే, గూగుల్పే చేయాలనుకునే దాతలు 7032587031 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.



పారదర్శకంగా ఓట్ల లెక్కింపు

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేసేందుకు అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు, వారి ఏజెంట్స్ సహకరించాలని 117 - నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్,కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు, ఏజెంట్లతో కౌంటింగ్ నిర్వహణపై కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 4వ తేదీన ఉదయం 8.00 గంటల నుంచి ప్రారంభమయ్యే కౌంటింగ్ ప్రక్రియలో మొదటిగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు చేపట్టనున్నామన్నారు. అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్లు, ఏ.ఆర్.ఓ. లు శర్మద, దేవీ కుమారీ, వెంకటేశ్వరరావు, వెంకట రమణ, శామ్యూల్, ప్రత్యూష, నాగేశ్వరరావు, స్వర్ణ, చక్రపాణి పాల్గొన్నారు.

గంధమహోత్సవానికి ఏర్పాట్లు

ప్రజాశక్తి-గుడ్లూరు

మండలంలోని తెట్టు దగ్గర సయ్యద్ సుల్తాన్ బీబీ దర్గాలో మే 30న గంధమహోత్సవం వైభవంగా నిర్వహిం చడానికి నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు. సయ్యద్ సుల్తాన్ బీబీ దర్గాలో 132 వ గంధ మహెూత్సవం వైభవంగా నిర్వహించేందుకు భక్తులకి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు రాత్రింబవులు పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో దర్గా కమిటీ ప్రెసిడెంట్ షేక్ జిలాని భాష కమిటీ సభ్యులు దర్గా వివరాలు గురించి కరపత్రం విడుదల చేశారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

వైసిపిలో ఓటమి భయం : టిడిపి

ప్రజాశక్తి -నెల్లూరు : ఎన్నికల ప్రక్రియ అనంతరం వైసిపి నాయకుల బాడీ లాంగ్వేజ్ మారిపోయిందని, ఓటమి భయంతో ఫ్రస్టేషన్ కు లోనై ఈవిఎంలను ధ్వంసం చేయడం, దాడులకు పాల్ప డటం హేయమైన చర్య అని టిడిపి నేత అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. మంగళవారం టిడిపి జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని ప్రత్యేకంగా పోస్టల్ బ్యాలెట్ ఈవీఎంలను జాగ్రత్త చేయాలని సూచించారు. వైసిపి నాయకులకు ఉన్న ఫ్రస్టేషన్ కి ఏదైనా చేసేలా ఉన్నారన్నారు.ఈ సమావేశంలో టిడిపి నాయకులు బీద రవిచంద్ర, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

ప్రజాశక్తి - లింగసముద్రం

ఎన్నికల కౌంటింగ్ రోజున,ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు మండల పరిధిలో 144 సెక్షన్ మరియు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని కందుకూరు డి.ఎస్.పి ఏ శ్రీనివాస్ చెప్పారు.స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు లింగ సముద్రం మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు, టిడిపి నాయ కులతో సమా వేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీమాట్లాడారు.



మాట్లాడుతున్న డిఎస్‌పి శ్రీనివాస్

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-సంగం : మండలంలోని దువ్వూరు గ్రామంలోని శ్రీ షిర్డి సాయిబాబా మందిరం చతుర్థశ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం, నెల్లూరు, మాధవ్ డయాబిటీస్ సెంటర్ వారి ఆధ్వర్యంలో అంజనీ ప్రథమ చికిత్సాలయం వ్యవస్థాపకులు మాలకొండ శ్రీహరిబాబు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని దువ్వూరు గ్రామ పెద్దలు, సాయిబాబా గుడి కమిటీ మెంబర్ శివకుమార్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. గత 14 సంవత్సరాల నుండి దువ్వూరు గ్రామంలో ప్రథమ చికిత్సలు అందిస్తున్న మాలకొండ శ్రీహరిబాబు ఆధ్వర్యంలో షిర్డి సాయిబాబా మందిరం వార్షికోత్సవం సందర్భంగా నగరంలోని ప్రముఖ వైద్య నిపుణులను ఆహ్వానించి వారితో గ్రామంలోని పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు అందిస్తూ, ఆరోగ్యపరంగా ఎన్నో సేవా కార్యక్రమాల నిర్వహిస్తున్నారని శ్రీహరిబాబును అభినందించారు. ఈ శిబిరంలో దువ్వూరు, పరిసర ప్రాంత ప్రజలకు, భక్తులకు ఉచితంగా బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో మాధవ్ డయాబెటిస్ సెంటర్ టెక్నీషియన్స్ పాల్గొని వైద్యసేవలు అందించారు.

ముగిసిన గంగమ్మ జాతర

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని పోలంగారిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న గంగమ్మ జాతర చివరి రోజు మంగళవారంతో ముగిసింది. అమ్మవారిని వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకుడు సీతారామపురం మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరు రాజు దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. గ్రామంలో గంగమ్మ తల్లి ఊరేగింపు ఉత్సవాలలో పాల్గొన్నారు. అనంతరం మండలంలోని పలు పంచాయతీలకు చెందిన నాయకులతో మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల సరళి, జూన్ 4వ తేదీన వెలువడబోయే ఫలితాలలో వైసిపి మెజారిటీపై చర్చించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జూన్ 4వ తేదీ వెలువడబోయే ఎన్నికల ఫలితాలలో వైసిపి అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో విజయం సాధించి మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉంటారన్నారు. ఉదయగిరి ఎంఎల్‌ఎగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి, నెల్లూరు ఎంపిగా వేమిరెడ్డి విజయసాయి రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడుకు మరోసారి ప్రతిపక్ష హోదా తప్పదని, ఇవే ఆయనకు చివరి ఎన్నికలన్నారు. జగనన్న సంక్షేమ పథకాలు పార్టీలకు, కుల మతాలకు అతీతంగా అందాయి కాబట్టి ఓటింగ్ శాతం పెరిగిందని, జగనన్నకు మరోసారి ప్రజలు పట్టం గడతారాన్నారు. కార్యక్రమంలో గండిపాలెం మాజీ ఎంపిటిసి పాముల రమణయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయుడు గాజులపల్లి రామిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు రేనాటి సుధాకర్ నాయుడు, పానేమ్ చంద్రమౌళి, వైసిపి నాయకులు బసిరెడ్డి తిరుమల రెడ్డి,రేనాటి రమణయ్య, కాకర్ల కృష్ణ, పిడుగు నవీన్, ఆరేళ్ల దస్తగిరి, సుధీర్ గౌడ్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

భూసార పరిరక్షణపై సదస్సు

ప్రజాశక్తి-కావలిరూరల్ : ఇష్టానుసారంగా ఎరువులు పురుగు మందులు వాడకం వల్ల భూసారాన్ని కోల్పోవడమే కాకుండా ఆహార పదార్థాలు కూడా కలుషితం అయ్యే అవకాశం ఉన్నందున సేంద్రియ ఎరువులు వాడకం శ్రేయస్కరమని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డిడిఎ శివ నారాయణ పేర్కొన్నారు. కావలి రూరల్ మండలం పరిధిలోని తుమ్మలపెంట గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎ.లలిత ఆధ్వర్యంలో మంగళవారం భూసార పరిరక్షణపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిడిఎ శివనారాయణ మాట్లాడుతూ రైతులందరూ భూసారాన్ని పరిరక్షించుకునేందుకు మట్టి నమూనాలు సేకరించి వాటిని పరీక్షించాక వాటికి అనుగుణంగా ఎరువుల వాడకం చేపట్టాలన్నారు. భూసారం పెంచేందుకు రైతులకు రాయితీలపై రైతు భరోసా కేంద్రాల్లో పచ్చిరొట్ట ఎరువులైన జిలగలు, పిల్లి పెసర, అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రతిరైతు రాయితీపై ఇస్తున్న ఈ విత్తనాలు వేయడం వల్ల భూసారం పెరగడమే కాకుండా దిగుబడులు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎఒ వాసు, ఎఒ చక్రవర్తి, నెల్లూరు నుంచి వచ్చిన డిఆర్‌సి బృందం వారు, రైతులు పాల్గొన్నారు.

జామాయిల్ అక్రమ రవాణా

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీలోని సర్వే నెంబర్ 958లో ఒకటి రెండు 957లో ఒకటి రెండు ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూములలో అక్రమంగా జామాయిల్ చెట్లను నరుకుతున్న ముఠాను మంగళవారం స్థానిక రెవెన్యూ సిబ్బంది సమాచారంతో పక్కా సమాచారంతో స్వాధీన చేసుకొన్నారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ 957, 958 సర్వే నెంబర్లకు సంబంధించి భూహక్కు పత్రాలు నకిలీవని కలెక్టర్ వారు విచారించి ఆదేశాలు ఇవ్వడంతో ఆ భూములలో ఎవరు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకూడదని నిర్థిష్టమైన ఆదేశాలు ఉన్న కొందరు భూమి తనదేనని వ్యాపారస్తులను నమ్మించి జామాయిల్ కర్రను విక్రయించడం జరిగిందని తెలిపారు. సమాచారం అందుకున్న రెవెన్యూ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని అక్కడ ఉన్న కూలీలను వారికి సంబంధించిన ఆటోను కర్రను తరలించడానికి సిద్ధంగా ఉన్న లారీలు స్వాధీనం చేసుకున్నారు. తగు విచారణ జరిపిన అనంతరం వాహనాలను పోలీసులకు అప్పగించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : పిఎం ప్రణాం కార్యక్రమంలో భాగంగా ఇందుకూరుపేట మండలం కొత్తూరు రైతుభరోసా కేంద్రం పరిధిలోని పాములవారి పాలెంలో అగ్రికల్చర్ ఎడి రాజ్‌కుమార్, ఇఫ్కో జిల్లా మేనేజరు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో భూసార పరిరక్షణకు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇఫ్కో నానో యూరియా, నానో డిఎపిలను పంట పొలాలలో ప్రయోగాత్మకంగా స్ప్రే చేయించి రైతులకు వాటి ఉపయోగాల గురించి వివరించారు. అనంతరం ఎడిఎ రాజ్‌కుమార్ మాట్లాడుతూ రసాయనాలు ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు అయిన బయోఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు వాడి భూసారాన్ని పెంచి తద్వారా అధిక దిగుబడులు రైతులు సాధించాలని కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి మండలంలో పిఎం ప్రణాం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా ఇఫ్కో మేనేజరు లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ నానో యూరియా రైతులు వాడడం వల్ల అధిక కర్చులు తగ్గించడంతో పాటు, పంటలకు తెగులు బెడద తగ్గి నాణ్యమైన దిగుబడులు రైతులు సాధిస్తారని తెలిపారు. నానో యూరియా వల్ల 90శాతం పైరుకు మందు అందుతుందన్నారు. యూరియాతో పాటు నానో డిఎపి కలిపి పిచికారి చేయడం వల్ల రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ ఆఫీసర్ ఝాన్సీ, రైతులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల నిర్వహణకు వేలం

ప్రజాశక్తి-విడవలూరు మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు మంగళవారం దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆర్కే చైతన్య ఆధ్వర్యంలో వేలంపాటలు నిర్వహించారు. అయితే గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పోటాపోటీగా వేలంపాటలు పాడుకున్నారని దేవాదాయ శాఖ అధికారి జి రామకృష్ణ తెలిపారు. ఈ ఆదాయాన్ని దేవాదాయ శాఖ ద్వారా దేవాలయం అభివృద్ధికి ఖర్చు చేస్తామన్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ గుమస్తా బి వెంకటేశ్వర్లు, ఈవో జి రవీందర్ రెడ్డి, మాజీ చైర్మన్ చంద్రయ్య, ధర్మకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు

మాట్లాడుతున్న ఆత్మకూరు డిఎస్‌పి ఎన్.కోటారెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

జూన్ 4వ తేదీ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో గొడవలకు ఘర్షణలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు డిఎస్‌పి ఎన్.కోటారెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని డిఎస్‌పి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల కూడా అమలులో ఉంటుందని కౌంటింగ్ తర్వాత ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. ఎవరైనా అల్లర్లు గొడవలు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన గైడెన్స్ ప్రకారం ఖచ్చితంగా ప్రతిఒక్కరూ పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆత్మక డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, అలాగే 144 సెక్షన్ అమల్లో ఉంటుందని డిఎస్‌పి తెలిపారు. నలుగురు వ్యక్తులు గుమికూడి ఉండకూడదని, సభలు సమావేశాలు జరపకూడదని హెచ్చరించారు. ఏ పార్టీ వాళ్లు కూడా పెట్టకూడదని తెలిపారు. బాణాసంచా కాల్చడం, రోడ్లపై ఉత్సవాలు చేసుకోవడం ఇవన్నీ కూడా నిషేధించడం జరిగిందని తెలిపారు. ముందు రోజు నుండి వైన్‌షాపులు బందులో ఉంటాయని తెలిపారు. ఎట్టి పరిస్థితులలోనూ లూస్ లిక్కర్ అమ్మడం గానీ నమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. పెట్రోల్ బంకుల్లో కూడా లూజ్‌పెట్రోల్ అమ్మకూడదని తెలిపారు. ముందస్తుగా క్రాకర్ షాపుల యజమానులకు ఏ రాజకీయ పార్టీ నాయకులకు అమ్మకూడదని వారికి హెచ్చరించినట్లు తెలిపారు. జూన్ 4వ తేదీ కౌంటింగ్ అయితే ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన గైడెన్స్ ప్రకారం తప్పక ప్రతి ఒక్కరూ పాటించాలని, ఎవరైనా నిబంధనలకు అతిక్రమిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనవెంట సిఐ వేణు, ఎస్ఐ ముత్యాలరావు ఉన్నారు.

ప్రజాశక్తి-సంగం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నాగార్జున రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉందని, చట్టాన్ని ఎవరు అతిక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని సూచించారు. కౌంటింగ్ రోజున ర్యాలీలు, సభలు, సమావేశాలకు అనుమతిలేదని తెలిపారు. బాణసంచాలు కాల్చినా, విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాయకులు ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు.

పంచాయతీ నిధులు గోల్‌మాల్

- సమాధానం చెప్పాలని పంచాయతీ కార్యదర్శిని నిలదీసిన ఉలవపల్లి గ్రామస్తులు
- వివరాలు తెలపకపోతే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామంటూ ఆందోళన

పంచాయతీ కార్యదర్శిని నిలదీస్తున్న మహిళలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల) చేజర్ల మండలం ఉలవపల్లి గ్రామ పంచాయతీకి చెందిన సుమారు రూ.6,07,690 గోల్‌మాల్ జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. దానిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసి ఉన్నామని పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయడంతో మంగళవారం నిర్వహించిన గ్రామసభకు విచ్చేసిన పంచాయతీ కార్యదర్శిని గోల్‌మాల్‌పై సమాధానం చెప్పాలంటూ నిలదీస్తూ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తులు ఆందోళన చేశారు. పంచాయతీ నిధులను గ్రామ సర్పంచి, కార్యదర్శి ఇద్దరు దారి మళ్లించి పంచుకున్నారని, దానిపై కార్యదర్శి సరైన వివరణ ఇవ్వకపోతే ఇక్కడి నుండి వెళ్లేందుకు వీలు లేదంటూ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. గ్రామ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన సుమారు రూ.6 లక్షలకు పైగా నగదును చేయని పనులు చేసినట్లుగా రికార్డులు రాసి గోల్‌మాల్ చేశారని నిధుల వివరాలను తెలియపరచకపోతే కార్యదర్శిపై చేజర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు తెలిపారు. కానీ తనకు ఏం తెలియదని వచ్చిన నిధులను గ్రామ సేవకులే అందజేశారని తాపీగా కార్యదర్శి సమాధానం చెప్పడం ఆశ్చర్యానికి గురిచేసింది. గ్రామ అభివృద్ధి కోసం వచ్చిన నిధులను గ్రామ ప్రజాప్రతినిధులకు ఖర్చుల కోసం ఇచ్చినట్లు కార్యదర్శి చెప్పడం విడ్డూరంగా ఉందని వెంటనే పంచాయతీ కార్యదర్శిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

మల్లికార్జున స్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-కోవూరు

జొన్నవాడలోని శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటిరోజు మంగళవారం సాయంత్రం అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు వాస్తవ్యులు కొండ మల్లికార్జున రెడ్డి, లక్ష్మీ దంపతులు, వెంకటేష్, వైష్ణవి ఉభయకర్తలుగా వ్యవహరించారు. గణపతిపూజ స్వస్తి పుణ్యాహవాచనం త్రిశూలేశ్వర పూజ, రక్షాబంధన పూజ, ఆచార్య దిబుత్విగ్వరుణం, దీక్షా స్వీకారం, యమునా పూజ, మృత్సంగ్రహణం, నవపాలికలయందు చతుర్థ శౌషధి స్థాపన (అగ్ని ప్రతిష్ట) దేవీదేవత నవగ్రహ అష్టదిక్పాలక కలశ స్థాపన, దీక్షాహోమం తదితర కార్యక్రమాలు ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా దేవదాయ శాఖ అధికారి జంజనం శ్రీనివాస్ రావు, దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి విరుపావఝ్ఝుల గిరికృష్ణ, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

పగడ్బంధీగా కౌంటింగ్ ఏర్పాట్లు

మాట్లాడుతున్న ఆర్‌డిఒ మధులత

ప్రజాశక్తి-ఆత్మకూర అర్బన్

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గ కౌంటింగ్ నెల్లూరు నగరంలోని ప్రియదర్శిని కళాశాలలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కౌంటింగ్ ప్రక్రియ పగడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు ఆత్మకూరు ఆర్‌డిఒ మధులత తెలిపారు. మంగళవారం ఆర్‌డిఒ కార్యాలయం లో ఆమె ఛాంబర్‌లో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కౌంటింగ్ ప్రక్రియకు ఏజెంట్లు నియామకం పాటించాల్సిన నిబంధనలు తదితర అంశాలపై ఆమె మాట్లాడారు. మొత్తం 14 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌ల ఎంపిక కోసం రెండు టేబుల్ సర్వీసు ఓట్ల లెక్కింపునకు ఒక టేబుల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పార్టీల నాయకులు ఏజెంట్లుగా 18 మందిని నియమించుకోవచ్చన్నారు. కాగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు సర్వీస్ ఓట్లు మొత్తం 3150 పోలయ్యాయని రౌండ్‌కు 500చొప్పున ఓట్లు లెక్కిస్తారని ఆమె తెలిపారు. నియోజకవర్గంలోని మొత్తం ఓట్లు 2,15,401 ఓట్లు గాను 1,79829 ఓట్లు పోలై 83.49 శాతం నమోదు అయినట్లు తెలిపారు. పార్టీల నాయకులు ఏజెంట్లు సమావేశానికి 31వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు జాబితాలు సమర్పించి తమ ఎదుట ఏజెంట్లు సంతకాలు చేయాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించే కళాశాలలో పార్టీలో ఏజెంట్లకు సైతం భోజనం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.

నేడు జక్కా వెంకయ్య వర్ధంతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నిస్వార్థ ప్రజా నాయకుడు, నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత జిల్లా మార్క్సిస్ట్ మహోద్యమ జక్కా వెంకయ్య 6వ వర్ధంతి సభ ఆత్మకూరు పట్టణంలోని చెర్లో రమణారెడ్డి భవన్ (సిపిఎం పార్టీ కార్యాలయం)లో వర్ధంతి సభ ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు పార్టీ పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమం సిపిఎం పట్టణ శాఖ ఆధ్వర్యంలో జరుగుతుందని, సిపిఎం నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఎన్‌టిఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : నటసార్వభౌమ తెలుగు రాష్ట్ర ఆశాజ్యోతి నందమూరి తారక రామారావుకు భారతరత్న పురస్కారాన్ని ఇవ్వాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచల బాబు యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా ఆ మహనీయునికి భారతరత్న పురస్కారం అందిన నేడే ఆయనకు ఘనంగా నివాళులర్పించినట్టన్నారు. నందమూరి తారక రామారావు జన్మదిన జరుపు బలహీన వర్గాల వారికి పండుగ దినమని రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల వారికి చట్టసభలలో సముచిత స్థానం కల్పించిన గొప్ప నాయకుడన్నారు.

ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని టిడిపి కార్యాలయంలో మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య ఆధ్వర్యంలో టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో ఎన్‌టిఆర్ చిరస్థాయిగా నిలిచారన్నారు. తెలుగు ప్రజలకు గుర్తింపు స్థానాన్ని తీసుకొచ్చిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కుతుందన్నారు. వైఎస్‌ఎంపిపి దేవనబోయిన మధు, పేరం సుధాకర్ రెడ్డి, చంద్ర ఉమా మహేశ్వరరావు, బాల గురువారెడ్డి, ఏనుగు వెంకటేశ్వర్ రెడ్డి, నాదెళ్ల రాజా, మానం కొండలరావు, నల్లగొర్ల వెంకటరావు, మాలెం రామ్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూకూరు అర్బన్ : తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని నందమూరి తారక రామారావు చాటి చెప్పారని పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం రవితేజ కళ్యాణ మండపం టిడిపి కార్యాలయంలో ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, సుంకర పెంచలయ్య చౌదరి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, ఐ వి రమణారెడ్డి, బుజిరెడ్డి, ఖాదర్ భాషా, కౌన్సిలర్ వేణు, తోడేటి వెంగయ్య, మల్లికార్జున పాల్గొన్నారు.



ప్రజాశక్తి-అనంతసాగరం : దేశంలోనే సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన మహానేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా మండల పార్టీ అధ్యక్షురాలు మునగపాటి సునీత ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. కార్యక్రమంలో అనంతసాగరం బిట్ -1 ఎంపిటిసి రాపూరు బుజ్జమ్మ, మెట్టుకూరు కృష్ణారెడ్డి, లక్ష్మీరెడ్డి, శివారెడ్డి, మెట్టుకూరు సుబ్బారెడ్డి, మస్తానయ్య, టిడిపి మైనారిటీ నాయకుడు ఖాసీం భాషా, రాపూర్ జనార్ధన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నర్సారెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం వ్యవస్థాపకులు, సినీ నటులు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం 101వ జయంతి కేకును మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి కట్ చేశారు. కార్యక్రమంలో చేరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ వెంగప్ప నాయుడు, చీమల తాతయ్య, బుజ్జన్న చంద్రమౌళి, రొడ్డ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు మండల టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం పేదలకు భోజనాల ప్యాకెట్ల ను టిఎన్ఎస్ఎఫ్ నాయ కులు శివకృష్ణ సురేష్ కొండల్ పంపిణీ చేశారు. బొజ్జ నరసింహులు, చింతన బోయిన శివ కృష్ణ, నల్లిపోగు రాజా, నరసింహులు, గూడూరు వెంకటేశ్వరరావు, మా భాషా, సర్దార్, మేస్త్రీ వెంకటేశ్వర్లు, సయ్యద్ నవాజ్, తుమ్మల కిరణ్, బిజెపి వెంకటేశ్వర్లు, మట్ల రామయ్య, లక్ష్మయ్య, నాగయ్య, గాజుల బాబు, కొండలరావు, హరీష్, అంకయ్య, ఖాన్‌సా, బాలకృష్ణ, బాలఅంకయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : టిడిపి వ్యవస్థాప కులు నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు సీతా రామ పురం లోని టిడిపి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. టిడిపి నాయకులు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్‌ను కట్ చేసి ఎన్‌టిఆర్ అభిమానులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్‌సిసెల్ నాయకులు నెలటూరి జాషువా, సర్పంచ్ ముత్తురు వెంకట సుబ్బయ్య, గాజులపల్లె చంద్రారెడ్డి, బద్వేలు రమణారెడ్డి, జమ్మలమడుగు ఇజ్రాయిల్, యెడమ ప్రవీణ్, ఎ.రఘు, అల్లూరి శ్రీనివాసులు, సుమన్, కిరణ్, సుబ్బారావు, రాజేష్, ఎన్‌టిఆర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో దోమల మందు పిచికారి

ప్రజాశక్తి-మర్రిపాడు

జిల్లా మలేరియా అధికారి ఆదేశాలమేరకు వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్ సూచనల మేరకు స్థానిక ఎస్‌సి ప్రభుత్వ బాలుర, బాలికల వసతి గృహాల్లో దోమల నివారణకు ఉదయగిరి మలేరియా అధికారి నౌషాద్ ఆధ్వర్యంలో మంగళవారం దోమల మందును పిచికారి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 12 నుండి పాఠశాలలు పున:ప్రారంభం కానుండగా వసతిగృహాల్లో విద్యార్థులకు ఎటువంటి అవరోధాలు కలుగకుండా దోమల నివారణకు మలాథియాన్ పిచికారి చేశామన్నారు. ప్రతేడాది ఈ ప్రక్రియను చేపడుతున్నామని వివరించారు. కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి కొండారెడ్డి, సూపర్‌వైజర్ జగన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

9న ప్రమాణస్వీకారం ఖాయం

ప్రజాశక్తి-ఉదయగిరి

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మరోసారి జూన్ 9న ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని శకునాలపల్లి సర్పంచ్ సంఘ అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళ వారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వైసిపి శాసనసభ ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి గెలుపు ఆరునూరైనా నూరు ఆరైనా ఎవరూ ఆపలేరన్నారు. ఎంపి అభ్యర్థిగా విజయసాయిరెడ్డి మరోమారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి శాసన సభ్యులుగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి తొమ్మిదో తేదీ ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని ఆశాభవం వ్యక్తం చేశారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎంపిగా శాసనసభ్యులుగా రాష్ట్ర జిల్లా నియోజకవర్గ ప్రజలు ఎప్పుడో వారిని ఆశీర్వదించారన్నారు. ఉదయగిరి కోటపై వైసిపి జెండాను మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఎగురవేయడం ఖాయమన్నారు.

కావలిలో మాక్‌డ్రిల్

మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-కావలి

కావలిలో కౌంటింగ్ రోజున శాంతిభద్రతలను కాపాడేందుకు జిల్లా అడిషనల్ ఎస్.పి. గాదె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం కలికి యానాదిరెడ్డి విగ్రహం సెంటర్లో కావలి డిఎస్‌పి ఎం.వెంకటరమణ తన సిబ్బందితో మాక్‌డ్రిల్ నిర్వహించారు. కౌంటింగ్ రోజున అల్లర్లు చేయాలనుకున్న వారిని ఎలా అదుపు చేయవచ్చో.. మాటవినని వారిని భాష్పవాయువుతో నియంత్రించవచ్చో.. అప్పటికీ మాట వినకపోతే ముందస్తు హెచ్చరికలు చేసి, చెదరగొట్టవచ్చో.. లాఠీఛార్జ్ చేసి తరిమి కొట్టవచ్చో.. పరిస్థితిని అదుపులోకి తీసుకు వచ్చేందుకు చివరికి కాల్పులు జరుపుతారో తెలియజేప్పే రీతుల్లో పోలీసులు కళ్ళకు కట్టినట్లుగా ఈ మాక్ డ్రిల్‌లో చేసి చూపించారు. ఇది చూసిన వారెవరూ పోలీసుల హెచ్చరికలను మర్చిపోలేని విధంగా చట్టాన్ని ధిక్కరించే అవకాశం తీసుకోలేరని, ఈ మాక్‌డ్రిల్‌ను అడిషనల్ ఎస్. పి. నడిపిన తీరు అద్భుతమని పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో కావలి ఒకటో, రెండో పట్టణ, గ్రామీణ సి.ఐ.లు రాజేష్, కె.శ్రీనివాస్, కె.శ్రీనివాస్, నాగభూషణం, ఆయా స్టేషన్ల ఎస్.ఐ.లు, సిబ్బంది, వారికీ సహకారంగా కొందరు ప్రజలు పాల్గొన్నారు. ఈ మాక్ డ్రిల్‌కు ముందస్తుగా స్థానిక పోలీస్ గ్రౌండ్స్‌లో రెహార్సల్స్ నిర్వహించుకుని మరీ పాల్గొనడం విశేషం.

సబ్సిడీ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలం లోని రైతు భరోసా కేంద్రాలలో 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు సరఫరా చేయనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాలు అవసరమైన రైతులు సమీప రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. పచ్చిరొట్ట విత్తనాలపై 50 శాతం సబ్సిడీ పోను జనములు రూ.44, పిల్లి పెసర రూ.67 కిలో వంతున కొనుగోలు చేస్తున్నట్లు తెలియజేశారు. మండలంలోని రైతు సోదరులందరూ ఈ అవకాశాన్ని వినియోగించకోవాలని కోరారు.

వేసవి శిక్షణ శిబిరాలతో విజ్ఞానం

ప్రజాశక్తి-కోవూరు

విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాల పెంపునకు వేసవి శిక్షణ శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని గ్రంథాలయ అధికారి సురేందర్ రెడ్డి తెలిపారు. మండలంలోని గ్రంథాలయంలో మంగళవారం వేసవి శిక్షణ శిబిరాలలో భాగంగా విద్యార్థులకు దేశ నాయకుల జీవిత చరిత్రలు చదివించుట, తెలుగు పదాలు రాయుట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాలతో విద్యార్థుల్లో విజ్ఞానం .నైతిక విలువలు .పెంపొందుతాయని తెలిపారు అనంతరం కథలను వినిపించారు.

వామ్మో..గ్రామ సింహాలు..

- బెంబేలెత్తుతున్న ద్విచక్రవాహనదారులు
- చిన్నారులు, వృద్ధుల చెవ్వు కొరికేసిన కుక్కలు

విచ్చలవిడిగా తిరుగుతున్న గ్రామ సింహాలు

వృద్ధుడి చెవి కొరికేసిన గ్రామ సింహాలు

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు పట్టణంలో గ్రామ సింహాలతో బెంబేలెత్తుతున్నారు. ద్విచక్రవాహనదారులను తరిమి తరిమి కరుస్తున్నాయి. ఒక్కో సారి ద్విచక్రవాహనం నుంచి కింద పడి తీవ్ర గాయాలైన సందర్భాలున్నాయి. అధికారులకు ఎన్నిమార్లు విన్నవించినా ఫలితం శూన్యం. ఇటీవల కోవూరు వడ్డిపాళెం మార్కెట్ వద్ద ఓ చిన్నపాపను మూడు కుక్కలు కరవడం జరిగింది. పక్కనే ఉన్న వారు వాటిని తరమడంతో పాప ప్రాణాలు దక్కించుకుంది. రాళ్లమిట్ట వద్ద స్థానికంగా ఉన్న న్యూలిటిల్ ఫ్లవర్స్ పాఠశాలలో చదివే విద్యార్థిని ఇంటికి తీసుకెళ్తుండగా స్థానికంగా ఉన్న ఒక కుక్క అమాంతంగా దాడిచేసి తీవ్రంగా గాయపరిచింది. అదే విధంగా ద్విచక్ర వాహనంపై దంపతులు వెళు తున్నారు. వెనుక కూర్చొన్న ఆమె కాలును కరవడం జరిగింది. ఇలా కోకొల్లలుగా ఉన్నాయి. మండలంలోని చెర్లోపాళెంకు చెందిన ఆదూరు రామయ్య వృద్ధుడిని ఏకంగా చెవ్వుకొరికి తినడం జరిగింది. చుట్టుపక్కల వారు వాటిని తరమడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. గాయపడిన వృద్ధుడు కోవూరు సిహెచ్ వైద్యశాలలో చికిత్స పొందేందుకు వెళ్లాడు. ఆ గాయం చూసిన అక్కడి సిబ్బంది ఇది కొట్లాటలో తగిలిన గాయంలా ఉందని చెప్పడంతో ఆయన నివ్వెరపోయాడు. కొరికిన చెవి భాగాన్ని తీసుకురావాలని ఆస్పత్రి సిబ్బంది చెప్పడంతో ఆయనకు ఏమీ అర్థం కాలేదు. వైద్యం చేయకుండా పోలీసులకు ఫిర్యాదుచేశారా అని కుశల ప్రశ్నలు వేశారు. ఓ పక్క రక్తం కారుతుంది. వైద్యం చేయాల్సిన సిబ్బంది కొంత సేపు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు గాయపడిన వ్యక్తి చెప్పారు. కోవూరు పట్టణంలోని చికెన్ వ్యర్థాలు తింటూ ఎక్కువగా తింటున్నాయి. దీంతో అవి రాక్షసంగా మారుతున్నాయి. కొన్ని రోజులు ఈ వ్యర్థాలు లభించక పోతే మనుషులపై పడే అవకాశం ఉందని స్థానికులు భయాందోళనలు చెందుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు వీటి బారి నుంచి రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

In The Court of The 1st Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 74 / 2022

M/s. Union Bank of India, Erstwhile known as Andhra Bank, Branch Office, Brindavanam Branch, Nellore, Rep. by its Branch Manage, Nellore Town - Plaintiff

Vs

Shaik Gayaz - Defendant

Notice to Defendant

Shaik Gayaz,
S/o **Chan Basha,** D.No. 22-2-145, Kumari Street, Nellore Town,

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టు లో బ్యాంక్‌లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే11-07-2024** దిన వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామిశెట్టి సుభాషిణి, M.A., L.L.M., P.hd.,
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.